ఎమ్మెల్యేలపై దాడులు దుర్మార్గమైన చర్య

ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

గజ్వేల్, సెప్టెంబర్ 4: వరద బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, సబితాఇంద్రారెడ్డి, జగదీశ్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, మాజీమంత్రి పువ్వాడి అజయ్‌కుమార్ వాహనాలపై ఖమ్మంలో కాంగ్రెస్ గూండాలు ఓర్వలేక దాడులకు పాల్పడడం దుర్మార్గమైన చర్య అని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి అన్నారు. ఈసందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ పరామర్శతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ప్రజల్లో వచ్చే మంచి పేరు చూసి ఓర్వలేకనే ఇలాంటి దాడులను ప్రభుత్వం ప్రోత్సాహిస్తుందన్నారు. రాజ్యంగాన్ని గౌరవించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యేపై దాడులు చేయిస్తూ ఏదో సాధించామనే భ్రమలో ఉందని ప్రతి విషయాన్నిప్రజలు గమనిస్తున్నారన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా ప్రజలకు తక్షణసాయం అందించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనతో ప్రజలకు ఎలాంటి న్యాయం చేకూరలేదని, అధికారులు సహాయక చర్యలు చేపట్టి బాధితులను ఆదుకోవాలన్నారు.

మాజీ మంత్రుల వాహనాలపై దాడులు అమానుషం

హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్

హుస్నాబాద్, సెప్టెంబర్ 4: వరద బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన మాజీ మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, సబితాఇంద్రారెడ్డి, పువ్వాడ అజయ్‌కుమార్ వాహనాలపై కాంగ్రెస్ మూకలు దాడికి పాల్పడటం అమానుషమని, దుర్మార్గపు చర్య అని మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ తీవ్రంగా ఖండించారు. బుధవారం హుస్నాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో బాధిత కుటుంబాలను పరామర్శించేందుకు వెళ్లిన మాజీ మంత్రులపై కొందరు కార్యకర్తలను రెచ్చగొట్టి మంత్రులే దాడులకు ఉసిగొల్పారని, ప్రతిపక్ష పార్టీల నాయకులను ప్రజల్లోకి వెళ్లకుండా చేసేందుకు, ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రజలకు తెలుస్తుందనే భయంతోనే దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మాజీ మంత్రులపైనే దాడులకు పాల్పడుతున్నారంటే ఖమ్మం జిల్లాలో సాధారణ ప్రజలు ఎలాంటి భయాందోళనల మధ్య జీవిస్తున్నారో తెలుస్తుందన్నారు. కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు ఇటువంటి ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలకు పాల్పడితే ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని, త్వరలోనే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగడుతామని హెచ్చరించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. మరో రెండు రోజుల పాటు వర్షాలు ఉన్నాయనే వార్తలు వస్తున్నందున ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అధికార యంత్రాంగం ప్రజల మధ్యలో ఉండి వారు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండొద్దని, అవసరమైతే తప్పా బయటకు రావొద్దన్నారు. ఇంటి పరిసరాలతో పాటు వ్యక్తిగతశుభ్రతను పాటించాలన్నారు. పొలాల వద్దకు వెళ్లినప్పుడు రైతులు జాగ్రత్తంగా ఉండాలని సూచించారు. సమావేశంలో బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మల్లికార్జున్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల దాడి సిగ్గుచేటు

గజ్వేల్, సెప్టెంబర్ 4: మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితాఇంద్రారెడ్డి, అజయ్, జగదీశ్‌రెడ్డి కార్లపై కాంగ్రెస్ నాయకుల దాడి సిగ్గుచేటని రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యుడు దేవీ రవీందర్ అన్నారు. బుధవారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కష్టాల్లో ఉన్న ప్రజలను పరామర్శించి మనోధైర్యం చెప్పి సహాయం చేయడం తప్పుగా కనిపిస్తుందా అని ప్రశ్నించారు.కాంగ్రెస్ నాయకులు దాడులు చేయ డం సిగ్గుచేటని ప్రభుత్వం సరైన సమయంలో స్పందించి ఉంటే ఇంత ప్రాణనష్టం, ఆస్తినష్టం జరిగేదా అని ప్రశ్నించారు. కౌన్సిలర్ శ్రీనివాస్, నాయకులు శివకుమార్, కృష్ణ, దశరథం పాల్గొన్నారు.

ప్రభుత్వం విఫలం

వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గొడుగు స్వామి విమర్శించారు. ఖమ్మంలో వరద బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన మాజీ మంత్రి హరీశ్‌రావు బృందంపై కాంగ్రెస్ గూండాలు దాడులకు పాల్పడడం సిగ్గుచేటన్నారు. సమావేశంలో నాయకులు ఆంజనేయులు, అనిల్, స్వామి పాల్గొన్నారు.

హరీశ్‌రావు కాన్వాయ్‌పై దాడి హేయమైన చర్య

జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 4: ఖమ్మం జిల్లాలో వరద బాధితులకు సాయం చేయాల్సిన కాంగ్రెస్ నాయకులు పట్టించుకోకపోవగా మాజీ మంత్రి హరీశ్‌రావు కాన్వాయ్‌పై దాడులు చేయడం హేయమైన చర్య అని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, పీర్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ యాదవరెడ్డి, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు కొత్తకవితాశ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. బుధవారం మండల కేంద్రంలో ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులతో కలిసి వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు బుద్దనాగరాజు, మునిగడప మాజీ ఎంపీటీసీ కిరణ్‌గౌడ్, ధర్మారం, పీర్లపల్లి మాజీ సర్పంచులు రాజు, చంద్రం, నాయకులు బహీర్, సత్తిరెడ్డి, జహంగీర్, బాపురెడ్డి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

కోహెడ మండలంలో భారీ వర్షం

నీట మునిగిన ఇండ్లను పరిశీలిస్తున్న కలెక్టర్ మనుచౌదరి

కోహెడ, సెప్టెంబర్ 4: కోహెడ మండలంలో బుధవారం తెల్లవారుజామున భారీ వర్షం కురిసింది. మండలంలోని మోయతుమ్మెద, ఎల్లమ్మవాగులు ఉప్పొంగి ప్రవహించాయి. పరివేదలో ధావల్ చెరువు,మరో రెండు గ్రామాల్లో కుంటలు తెగిపోయాయి. కోహెడలో బాదుగుల చెరువు మత్తడి దూకి నీరు గ్రామంలోకి వచ్చింది. పోచమ్మ వాడనీట మునిగింది. శనిగరం, సింగరాయ ప్రాజెక్టులు అలుగుపోతున్నాయి. కలెక్టర్ మనుచౌదరి, సీపీ అనురాధ మండలంలోని బస్వాపూర్‌ను సందర్శించారు. పలు ఇండ్లలోకి నీరు చేరడంతో బాధితులను పరామర్శించారు.

ఇబ్బందులు ఉంటే సమాచారం ఇవ్వండి

హుస్నాబాద్ పట్టణంలోని ప్రధాన రహదారిపై వరదను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న తదితరులు

హుస్నాబాద్‌టౌన్, సెప్టెంబర్ 4: వర్షంతో ఇబ్బందులు ఉంటే తక్షణమే సమాచారం ఇవ్వాలని వారికి సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న సూచించారు. పట్టణంలోని వరద ప్రాంతాల్లో బుధవారం అధికారులతో కలిసి ఆమె పర్యటించారు. మున్సిపల్‌వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనిత, కమిషనర్ టి. మల్లికార్జున్‌గౌడ్, పలువురు కౌన్సిలర్లు, అధికారులు ఉన్నారు.

పిడుగుపాటకు గేదెమృతి....

హుస్నాబాద్ పట్టణంలోని సావుల చంద్రయ్యకు చెందిన గేదె బుధవారం తెల్లవారుజామున పిడుగుపాటకు మృతిచెందింది. ఈ సందర్భంగా రైతుకుటుంబాన్ని చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న తదితరులు పరామర్శించి ఓదార్చారు.

కష్టపడి చదవాలి

మద్దూరు(ధూళిమిట్ట), సెప్టెంబర్ 4: విద్యార్థులు ఉజ్వల భవిష్యత్ కోసం కష్టపడి చదవాలని మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్ అన్నారు. బుధవారం మద్దూరు ఉన్నత పాఠశాలలో హెచ్ఎం చంద్రశేఖర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో సైబర్ నేరాలపై విద్యార్థులకు పోలీసులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులకు ఓటీపీ చెప్పకూడదన్నారు. పాఠశాల ఆవరణలో రాత్రి మందుబాబులు మద్యం తాగుతున్నారని, దీనిని కట్టడి చేయాలని ఉపాధ్యాయులు ఎస్సై దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో సిద్ధార్థ, సురేశ్, క్రాంతికుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నష్టపోయిన బాధితులకు పరిహారం అందించాలి

దుబ్బాక,సెప్టెంబర్4: ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణ సహాయం అందించాలని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు డిమాండ్ చేశారు. బుధవారం దుబ్బాక సివిల్ జూనియర్ కోర్టులో ఓ కేసు విషయంలో ఆయనతో పాటు పలువురు స్థానిక బీజేపీ నాయకులు హాజరయ్యారు. ఆనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...వర్షాలకు నష్టపోయిన బాధిత కుటుంబాలు , రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. దవాఖానలో మందుల కొరత ఉండటంతో రోగులకు సరైన వైద్యం అందడం లేదని ఆరోపించారు. ప్రజా సంక్షేమంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. హైడ్రా పేరుతో నిరుపేదలను ఇబ్బందులకు గురి చేయవద్దని ఆయన ప్రభుత్వానికి సూచించారు.

ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే డెంగీ మరణాలు

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

తడకపల్లిలో సుతారి కనకలక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు

జాన్‌వెస్లీ కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు

వ్యవసాయాధికారులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 4 : ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే డెంగీ మరణాలు సంభవిస్తున్నాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. పారిశుధ్య నిర్వహణ లోపం.. ప్రజలకు శాపంగా మారిందన్నారు. బుధవారం మండలంలోని తడకపల్లిలో ఇటీవల డెంగీతో మృతి చెందిన సుతారి కనకలక్ష్మి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. వారి కుటుంబ పరిస్థితిని తెలుసుకొని ఇద్దరు చిన్నపిల్లలను చూసి చలించిపోయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ లోపం వల్లనే డెంగీ జ్వరాలు విజృంభిస్తున్నాయని, ఇది ప్రభుత్వం మొద్దు నిద్రకు నిదర్శనమన్నారు.

బీఆర్ఎస్ నాయకుడి కుటుంబానికి పరామర్శ

మండలంలోని బూర్గుపల్లికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గురువయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.. ఆయన కుటుంబ సభ్యులను మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పరామర్శించారు. ఆ కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం బూర్గుపల్లిలో ఎల్వీ ప్రసాద్ కంటి దవాఖాన ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత క్యాంపును సందర్శించారు.

పలు కుటుంబాలకు ....

సిద్దిపేట,సెప్టెంబర్ 4: పలు కుటుంబాలను సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పరామర్శించారు. సిద్దిపేట రూరల్‌మండలం రావురూకులకు చెందిన విశ్రాంత ఉపాధ్యయుడు జాన్‌వెస్లీ ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా ఆయన కుటుంబసభ్యులను పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతూ దవాఖానలో చికిత్స పొందుతున్న కౌన్సిలర్ తాడూరి సాయిశ్వర్‌గౌడ్‌ను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. నారాయణరావుపేట మండలం కోదండరావుపల్లికి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు చల్లా మధుసూదన్‌రెడ్డి బ్రెయిన్ స్ట్రోక్‌తో పట్టణంలోని దవాఖానలో చికిత్సపొందుతున్న విషయం తెలుసుకొని ఆయన్ను పరామర్శించారు. ఆయన వెంట సుడా మాజీ చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ప్రభాకర్‌వర్మ, రూరల్‌మండల అధ్యక్షుడు ఎర్ర యాదయ్య ఉన్నారు.

ప్రతి రైతుకు పరిహారం అందేలా చూడాలి

ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం పక్కాగా అందేలా చూడాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట నియోజకవర్గ స్థాయి వ్యవసాయాధికారులతో క్యాంపు కార్యాలయంలో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పంట నష్టపోయిన ప్రతి రైతుకు రూ.10 వేల పరిహారం అందేలా చూడాలన్నారు. వ్యవసాయాధికారులు పద్మ, పరశురాంరెడ్డి, గీత, జయంత్, నరేశ్, శ్రీనాథ్ పాల్గొన్నారు.

ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది గురువులే

ఉత్తమ ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

సిద్దిపేట టౌన్,సెప్టెంబర్ 4 : ''సమాజంలో గురువు స్థానం ఉన్నతమైనది ..విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది గురువు లేనని'' మాజీమంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట ఎన్జీవోస్ భవన్‌లో బుధవారం రాత్రి ఉత్తమ ఉపాధ్యాయల సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ప్రపంచంలో గురువుకు ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. రాష్ట్రంలోని 33జిల్లాలో టెన్త్ ఫలితాల్లో సిద్దిపేటను ప్రథమ స్థానంలో నిలిపిన ఘనత ఉపాధ్యాయులదేనని కొనియాడారు. బాసర ట్రీపుల్ ఐటీలో సిద్దిపేట జిల్లా వాసులు అత్యధికంగా 169 సీట్లను కైవసం చేసుకున్నారని గుర్తుచేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు,పబ్లిక్ సర్వేంట్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

అలుగు పారుతున్న చెరువులు ,కుంటలు

నారాయణరావుపేట: గుర్రాలగోందిలో మత్తడి దుంకుతున్న చిన్నరాయునిచెరువు

బెజ్జంకి : ఉధృతంగా ప్రవహిస్తున్న ఈదులవాగు

నారాయణరావుపేట, సెప్టెంబర్ 4: మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు,కుంటలు మత్తడి దుంకుతున్నాయి. మండలంలోని గుర్రాలగోంది చిన్నరాయుని చెరువు , నారాయణరావుపేట పెద్దచెరువు అలుగు పారుతున్నాయి.మండలంలోని లక్ష్మీదేవిపల్లి, మాటిండ్ల గ్రామాల్లో ఇండ్లు కూలిపోయాయి. కూలిన ఇండ్లను తహసీల్దార్ లక్ష్మణ్, ఆర్ఐ అర్జున్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వరి,పత్తి తదితర పంటలను మాజీ ఎంపీపీ బాలకృష్ణ, వ్యవసాయాధికారులు పరిశీలించారు.

చేర్యాల గాంధీ ఏరియాలో చేరిన వరద నీరు

బెజ్జంకి : గాగిల్లాపూర్‌లో బాధితులతో మాట్లాడుతున్న అధికారులు

బెజ్జంకి మండలంలో వర్ష బీభత్సం

బెజ్జంకి, సెప్టెంబర్ 4: మండలంలో మంగళవారం రాత్రి కురిసిన వర్షం బీభత్సం సృష్టించింది. గాగిల్లాపూర్‌లో లోతట్టు ప్రాంతాల్లోని ఇండ్లలోకి వరద చేరింది. డీపీవో దేవకీదేవి, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో ప్రవీణ్, ఎస్సై కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ ఇండ్లను పరిశీలించి వారికి మహిళా సంఘం భవనంలో పునరావాసం కల్పించారు. తోటపల్లి శివారులో బోయినిపల్లి శ్రీనివాస్‌రావుకు చెందిన పాడిగేదె పిడుగుపాటుకు మృతి చెందింది. చీలాపూర్‌లో అమ్మరాజు పరశురాములుకు చెందిన ఇంటితోపాటు గుండారం, బెజ్జంకి, పలు గ్రామాల్లో పలువురికి చెందిన ఇండ్లు పాక్షికంగా కూలిపోయాయి. బెజ్జంకి క్రాసింగ్ ఈదుల వాగు, పోతారం కల్వర్టు వద్ద వరద నీరు ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గాగిల్లాపూర్, చీలాపూర్ గ్రామాల్లో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి లోతట్టు ప్రాంతాల ప్రజలను అక్కడికి తరలించారు. మండలంలోని చెరువు, కుంటలు, తోటపల్లి ఆన్‌లైన్ రిజర్వాయర్ మత్తళ్లు దుంకుతున్నాయి. తోటపల్లిలో ఇటీవల మృతిచెందిన సందరి లక్ష్మణ్ కుటుంబానికి ఎంపీ బండి సంజయ్ రూ.25 వేల ఆర్థిక సాయం అందజేశారు.

చెరువులవుతున్న చేర్యాల కాలనీలు

చేర్యాల, సెప్టెంబర్ 4 : ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో చేర్యాల పట్టణంలోని పలు కాలనీల్లో నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గాంధీ ఏరియాలోని పలు ఇండ్లలోకి, సెల్లార్స్‌లోకి వరద చేరింది. మంగళవారం రాత్రి కురిసిన వర్షంతో తిరిగి ఇదే ఏరియాలోని ఇండ్లతో పాటు సెల్లార్స్ కాలనీ వీధుల్లోకి వరద చేరి చెరువులను తలపిస్తున్నాయి.

మండలంలోని తాడూరు, ఆకునూరు, వేచరేణి వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.మండలంలోని కడవేర్గు సమీపంలోని లోలెవల్ కల్వర్టు, చుంచనకోట ఎర్రచెరువు సమీపంలోని ప్రధాన రహదారిలోని లోలెవల్ కల్వర్టులపై, తాడూరు సమీపంలోని లోలెవల్ కల్వర్టులపై నుంచి గ్రామ వాగు ప్రవహిస్తుండడంతో నాలుగు రోజులుగా రాకపోకలు నిలిచిపోయాయి. పట్టణంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో కూలిపోయిన 15 ఇండ్లను రెవెన్యూ అధికారులు, సిబ్బంది పరిశీలించి నష్టాన్ని నమోదు చేస్తున్నారు.సీఐ శ్రీను ఆధ్వర్యంలో లోలెవల్ కల్వర్టుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఎస్సై నిరేశ్, పోలీస్ సిబ్బంది ప్రమాద హెచ్చరికలు ఏర్పాటు చేశా రు.రాత్రి కురిసిన వర్షంతో కేపీఆర్ కాలనీలో ఖాళీ ఇంటి స్థలాలు నీట మునిగిపోయాయి.పట్టణంలోని గాంధీ ఏరియా వద్ద వంతెన నిర్మాణం జరుగుతుండడంతో కుడి చెరువులోకి వరద వెళ్లేందుకు సరైన మార్గం లేక ఇతర ప్రదేశాలకు ప్రవహిస్తుండడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.

నారాయణరావుపేట: మాటిండ్లలో కూలిన ఇల్లు

చేర్యాల: ఉధృతంగా ప్రవహిస్తున్న తాడూరు వాగు

మంత్రిని కలిసిన గజ్వేల్ ఏఎంసీ పాలకవర్గం

గజ్వేల్, సెప్టెంబర్ 4: వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ,టీపీసీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిలను బుధవారం హైదరాబాద్‌లోని వాళ్ల నివాసాల్లో డీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి ఆధ్వర్యంలో ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సర్ధార్‌ఖాన్‌తో పాటు పాలకమండలి సభ్యులు మార్యదపూర్వకంగా కలిశారు.

ఏఎంసీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరణ

గజ్వేల్ వ్యసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా వంటేరు నరేందర్‌రెడ్డి బుధవారం మార్కెట్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మార్కెట్ కార్యదర్శి జాన్‌వెస్లీ శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ సర్ధార్‌ఖాన్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మనుచౌదరి, సీపీ అనురాధ

సిద్దిపేట కలెక్టరేట్, సెప్టెంబర్ 4: ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపు కోవాలని కలెక్టర్ మనుచౌదరి సూచించారు. వినాయక చవితి, మిలాద్ ఉన్ నబీ పండుగల సందర్భంగా బుధవారం కలెక్టరేట్‌లో సిద్దిపేట సీసీ అనురాధతో కలిసి ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదు మున్సిపాలిటీల పరిధిలో గత సంవత్సరం ఎన్ని వినాయక మండపాలు ఏర్పాటు చేశారు, నిమజ్జనం తదితర అంశాలపై సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, ఆర్డీవోలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్, సీపీ మాట్లాడుతూ వినాయక మండపాల ఏర్పాటు వల్ల ట్రాఫిక్,ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండాలన్నారు. అడిషనల్ కలెక్టర్ గరిమాఅగర్వాల్, ఆర్డీవోలు సదానందం, బన్సీలాల్, రామ్మూర్తి, జిల్లా గ్రామపంచాయతీ అధికారి దేవకీదేవి, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసమూర్తి, డీఆర్డీవో జయదేవ్ ఆర్యా, మత్స్యశాఖ అధికారి సురేశ్‌బాబ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పంట రుణమాఫీ సర్వేపై రైతుల అసంతృప్తి

పంట రుణమాఫీ కాలేదని పత్రాలు చూపిస్తున్న రైతులు

కొమురవెల్లి, సెప్టెంబర్ 4 : ఎన్నికల ముందు రూ.2లక్షల పంట రుణమాఫీ చేస్తామని చెప్పి తీరా గెలిచిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం కొర్రీలు పెడుతున్నదని రైతులు ఆరోపించారు. కొమురవెల్లి మండలంలోని గురువన్నపేటలో బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో మండల వ్యవసాయాధికారి వెంకటరమమ్మ ఆధ్వర్యంలో పంటరుణమాఫీ కాని రైతుల వివరాలు తీసుకున్నారు. గురువన్నపేటకు చెందిన పలువురు రైతులు ఏ ప్రతిపాదికన పంటరుణమాఫీ చేస్తున్నారని, రేషన్‌కార్డుకు రూ.2లక్షలా అని ప్రశ్నించారు. రూ.2లక్షలు పంట రుణమాఫీ చేయాలని రైతులు అడగడంతో పాటు 2లక్షలపైన ఉన్న రుణంకడితేనే ఇస్తారా అని నిలదీశారు. దానికి వ్యవసాయాధికారి మీ ఇష్టం కడితే కట్టండి కాని మీకు పంటరుణమాఫీ కాకుంటే మమ్ముల్ని అడగవద్దని సమాధానం చెప్పడంతో రైతులు అసంతృప్తి వ్యక్తం చేశారు.

ప్రభుత్వ వసతిగృహాల్లో అధికారుల తనిఖీ

గజ్వేల్, సెప్టెంబర్ 4: ప్రభుత్వ బాలుర ఎడ్యుకేషన్ హబ్‌లోని బాలికల వసతి గృహాలు,కేజీబీవీ వసతి గృహాన్ని మండల అధికారుల బృందం బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడి సదుపాయలను అడిగి తెలుసుకున్నారు. శ్రీగిరిపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ బల్వీర్‌సింగ్, మున్సిపల్ కమిషనర్ నర్సయ్య, డీటీ భార్గవ్ వసతిగృహాల్లోని వంట గదులు, బియ్యం, పప్పులు, వాష్ రూంను పరిశీలించారు. కేజీబీవీలో విద్యార్థులకు మెడికల్ క్యాంపు నిర్వహించి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. డాక్టర్లు ఆనంద్,శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవీందర్, సురేందర్, వాసుదేవ్ పాల్గొన్నారు.

నేడు స్పాట్ అడ్మిషన్లు

చేర్యాల, సెప్టెంబర్ 4 : పట్టణంలో ఇటీవల సంబంధితశాఖ అధికారులు ఏర్పాటు చేసిన సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల (నర్మెట్ట,జనగామ)లో ఈ నెల 5న స్పాట్ అడ్మిషన్లు చేపట్టనున్నట్లు ప్రిన్సిపాల్ మాన్విచంద్ తెలిపారు.ఇంటర్ మొదటి సంవత్సరంలో బైపీసీ, ఎంపీసీలో మిగిలిన సీట్లను భర్తీ చేసేందుకు దరఖాస్తు స్వీకరించనున్నట్లు తెలిపారు.అర్హతగల విద్యార్థినులు సర్టిఫికెట్స్‌తో ఉదయం 10గంటలకు కళాశాలకు చేరుకోవాలని కోరారు.

ఉపాధ్యాయ దినోత్సవం

మిరుదొడ్డి, సెప్టెంబర్ 4 : గురు పుజోత్సవాన్ని పురస్కరించుకొని మిరుదొడ్డిలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాల వేసి నివాళులర్పించారు. తహసీల్దార్ వీరేశ్, ఎంపీడీవో గణేశ్ రెడ్డి, ఎంఈవో జోగు ప్రభుదాస్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కురుమల ఆత్మీయ సమ్మేళనం

చేర్యాల, సెప్టెంబర్ 4 : మండలంలోని నాగపురి శివారు నల్లపోచమ్మ సమీపంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో బుధవారం కురుమ యువత ఆత్మీయ సమ్మేళనం కురుమ సంఘం రాష్ట్ర నాయకుడు శేరిలింగంపల్లి, పాపిరెడ్డికాలనీ అధ్యక్షుడు సూర్న శ్రీశైలం ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కురుమ యువజన సంఘాల నాయకులు సూర్న శ్రీశైలంను సన్మానించారు. కార్యక్రమంలో జనగామ, శేరిలింగంపల్లి నియోజకవర్గాల నాయకులు, పాపిరెడ్డికాలనీ నాయకులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు సన్మానం

సిద్దిపేట టౌన్,సెప్టెంబర్ 4 : సి